విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 26, జూన్ 2025

హంద్రీ నీవా పథకాన్ని పూర్తి స్థాయిలో నిర్మించాలి

సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర–అనంతపురం: రాయలసీమ జిల్లాలకు వరప్రసాదిని అయిన హంద్రీ నీవా పథకాన్ని పూర్తి స్థాయిలో నిర్మించాలని, చివరి ఆయకట్టుకు నీరు ఇవ్వాలని అనంత జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి సీ.జాఫర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విజయవాడ సిపిఐ రాష్ట్ర సమితి సమావేశంలో బుధవారం సీ.జాఫర్ మాట్లాడుతూ... తుంగభద్ర డ్యామ్ 32 గేట్లు మార్చాలని ఆపద్బాంధవుడు కన్నయ్య నాయుడు చెప్పినట్టు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, బీజేపీ కేంద్ర ప్రభుత్వాలు సత్వరం స్పందించి యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని కోరారు. రైతాంగాన్ని ఆదుకునేందుకు జాప్యం చేయకుండా పనులు ప్రారంభించాలని కోరారు.

కామ్రేడ్‌అబ్దుల్ వాహాబ్ సేవలు మరువలేనివి

విశాలాంధ్ర–గుంతకల్లు: ఆకస్మికంగా స్వర్గస్తులైన కామ్రేడ్ డి,అబ్దుల్ వహాబ్ సేవలు మరవలేమని.. అందర్నీ ప్రేమ ఆప్యాయతతో పలకరిస్తూ ప్రజా సమస్యలపై నిరంతరం తన ఆరోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా పోరాటం చేసిన గొప్ప వ్యక్తిఅని కొనియాడారు. ప్రథమ వర్ధంతి సభను బుధవారం పట్టణంలో బీటీ పకీరప్ప భవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్.గోపీనాథ్ అధ్యక్షతన ఈ కార్యక్రమానికి ముఖ్య ఆహ్వానితులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి.గోవింద్, సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి మహేష్ సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి బీసీ కుల్లాయప్ప ఎఐటియుసి మండల కార్యదర్శి ఈశ్వరయ్య వ్యవసా కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి దేవేంద్ర మున్సిపాలిటీ శాఖ అధ్యక్ష కార్యదర్శులు కొండయ్య, నరసయ్య ,మహబన్న తమ్ముడు కాజా ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ముందుగా సిపిఐ పట్టణ పార్టీ తరఫున పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని ఆయన ఫోటోకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బి.గోవిందు సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఎం వీరభద్రస్వామి మాట్లాడుతూ అబ్దుల్ వాహబ్ కుటుంబ సభ్యులకు దేవుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరుకుంటూ.. వీరి కుటుంబ సభ్యులకి సిపిఐ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు. వాహబ్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పనిచేసి ,గుంతకల్ మున్సిపాలిటీ కోఆప్షన్ సభ్యులుగా రెండుసార్లు, సిపిఐ పట్టణ కార్యదర్శిగా రెండు సార్లు పనిచేశారని, నిబద్ధత కలిగిన వ్యక్తిని కోల్పోవడం సిపిఐ పార్టీకి తీరని లోటుగా పేర్కొన్నారు. కార్యక్రమంలో సిపిఐ నాయకులు. ప్రజానాట్యమండలి పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు పుల్లయ్య, రైతు సంఘం నాయకులు ఉమర్ భాష చల్లా నాగేంద్ర గద్దం భాష మల్లయ్య దౌలా షబ్బీర్ చిదంబరం పాత గుంతకల్లు ఆమాలీలు మిల్లు హమాలీలో ట్రాన్స్పోర్ట్ హమాలీలు మున్సిపాలిటీ యూనియన్ శాఖ కార్యదర్శి వినోద్ రోహిత్ శిక్ష చిన్న నాగేంద్ర పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాలి..

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర–అనంతపురం : ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వతంత్ర భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయం అంటూ సంవిధాన్ హత్య దివస్ - 2025 (లాంగ్ లైవ్ డెమొక్రసీ)ను బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమర్జెన్సీపై ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను తిలకించారు (పరిశీలించారు.) అనంతరం భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మోర్ పవర్ టు డెమోక్రసీ, లాంగ్ లైవ్ డెమోక్రసీ, వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1975 జూన్ 25 న దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో దేశం కోసం జైళ్లకు వెళ్లి కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం జిల్లా నుంచి చిత్త శుద్దితో ఉద్యమాలు, పోరాటాలలో పాల్గొని, ఉద్యమలలో వారు అనుభవించిన కష్టలు వారి అనుభవాలను పెద్దలు కండ్లకు కట్టినట్టుగా ఒక సినిమా చూచిన విదంగా వివరించారని వీరికి ధన్యవాదాలు తెలియజేసారు. సంవిధాన్ హత్య దినం మనకు చరిత్ర ను గుర్తు చేయడమే కాదు భవిష్యత్ తరాలకు ఇది ఒక బోధనగా నిలుస్తుందని, మనం ప్రస్తుతం ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయవలసిన బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. మా తాత స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నారని, అదే స్ఫూర్తితో ఎమర్జెన్సీ సమయంలో కూడా ఉద్యమాలలో పాల్గొనడం జరిగిందన్న వివరాలను చిన్నప్పుడు తాత నుండి తెలుసుకోవడం జరిగిందన్నారు. ఎమర్జెన్సీ సమయంలో ఉద్యమాలలో పాల్గొన్న వారికి కొన్ని రాష్ట్రంలో పెన్షన్లు మంజూరు చేసియున్నారని సమావేశంలో పాల్గొన్న వక్తలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా రాష్ట్ర స్థాయి అధికారులతో చర్చి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరం ఎమర్జెన్సీ సమయంలో జిల్లా నుంచి పాల్గొన్న వారిని జిల్లా కలెక్టర్ శాలువాలతో సన్మానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పి 4 విధానంతో పేద ప్రజల ఆదుకొని వారిని అభివృద్ధి చేయాలని సంకల్పంతో ఉన్నారని, స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకు ముందు జిల్లా వాసులైన పరుచూరి రమేష్, శ్రీరంగయ్య, సంధ్యావందనం బద్రీనాథ్, జగన్మోహన్ రావులు ఎమర్జెన్సీని సమయంలో వారు పోరాటాల ఎదుర్కొన్న కష్టాలు, వారి అనుభవాలను వివరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డివిఈవో వెంకటరమణనాయక్, డిసిఓ అరుణకుమారి, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్‌లు వసంతలత, యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, ఏఓ అలెగ్జాండర్, పాల్గొన్నారు.

ప్రజలందరికీ అండగా ఉంటా

విశాలాంధ్ర–పామిడి: ప్రజలకు దగ్గరకు వెళ్లి వారి సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని పరిష్కరించడమే తన కర్తవ్యమని గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ తెలిపారు. పామిడి పట్టణం 3వ వార్డులో గత కొన్ని రోజులుగా విద్యుత్ సమస్య ఉందని వార్డు ప్రజలు తీసుకు వెళ్లడంతో ఆయన స్పందించి విద్యుత్ ఏఈ మధుసూదన్ రావు ఆధ్వర్యంలో 20 విద్యుత్ పోల్స్, తీగలు మంజూరు చేశారు. అనంతరం ప్రాథమికోన్నత పాఠశాలలో సర్వేపల్లి రాదాకృష్ణ విద్యామిత్ర కిట్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. కష్టపడి చదివి మీ తల్లిదండ్రులకు గురువులకు మంచిపేరు తేవాలన్నారు ఈవో అశ్వత్ నాయుడు, ఉపాధ్యాయులు, టిడిపి నాయకులు ప్రభాకర్‌చౌదరి పాల్గొన్నారు.

కసాపురం ఆలయ పర్యవేక్షణ ప్రత్యేక అధికారిగా గురు ప్రసాద్

విశాలాంధ్ర–గుంతకల్లు: శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి వారి దేవస్థానం కసాపురంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు స్వామి వారి దర్శనర్థమై విచ్చేయు భక్తుల మౌలిక సదుపాయములు, రుచికరమైన అన్న ప్రసాదములు వితరణ చేయుటకు, శానిటేషన్ పరంగా సకలములో దర్శనం ఏర్పాట్లు పర్యవేక్షణ చేయుటకు ప్రత్యేక అధికారిగా పట్టెం గురుప్రసాద్ డిప్యూటీ కమిషనరు రాయలసీమ జోన్ దేవాదాయ శాఖ కర్నూల్ వారిని నియమించింది. అందులో భాగంగా బుధవారం ఆయన దేవస్థానం సందర్శించి దాత ద్వారా నూతనంగా నిర్మిస్తున్న గోశాలతో పాటు ఆలయ పరిసరాల్లో ఉన్న కళ్యాణ కట్ట, క్యూలైన్స్, లడ్డు అన్న ప్రసాద పాకశాలలను పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న ఏర్పాట్లు బాగున్నాయి అని.. ఇంకనూ భక్తులకు మెరుగుయినా సౌకర్యములు కలిపించుటకు తగు చర్యలు చేపట్టాలని సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమం ప్రత్యేక అధికారితో పాటు ఆలయ ఈఓ కె.వాణి, అనంతపురం జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనరు తిరుమలరెడ్డి, సహాయ కార్యనిర్వాహణధికారి ఓ.వెంకటేశ్వరుడు, ఆలయ పర్యవేక్షకులు పి. వెంకటేశులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

గర్భిణీలకు ప్రత్యేక వైద్య సౌకర్యం..

విశాలాంధ్ర–శింగనమల: ప్రభుత్వ వైద్యాన్ని ప్రజలకు మరింత చేరువ చేసేలా కృషి చేస్తున్నామని మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రోహినాథ్ తెలిపారు. బుధశారం స్థానిక ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యశాలలో 24 గంటలు వైద్యులు అందుబాటులో వుంటున్నారని, గర్భిణీల కోసం ప్రత్యేక స్కానింగ్ సౌకర్యం ఏర్పాటు చేశామన్నారు. డెలివరీలు ప్రభుత్వ వైద్యశాలలో జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సమావేశంలో వైద్యులు చంద్రకళ, ఆంజనేయులు నాయక్, ప్రవీణ్, టిప్పు హుస్సేన్, రంగనాయకులు, పుష్పలత పాల్గొన్నారు.

టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడికి సన్మానం

విశాలాంధ్ర–డి.హీరేహాళ్ : టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడిగా ఎంపికైన తాయప్పను మండలంలోని ఓబులాపురం గ్రామంలో బుధవారం గ్రామ టిడిపి నాయకులు శాలువా కప్పి పూలమాలతో ఘనంగా సత్కరించారు. తాయప్ప మాట్లాడుతూ నాపై నమ్మకం నుంచి ఈ బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత రెడ్డికి ఆర్యవైశ్య కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ నాగల్లి రాజుకు కృతజ్ఞతలు తెలిపారు.

చీడపీడల పట్ల జాగ్రత్తలు తీసుకోండి

విశాలాంధ్ర–ఉరవకొండ : మండలంలోని లత్తవరం, షేక్షాన్ పల్లి పంచాయతీలో బుధవారం 'పొలం పిలుస్తుంది' కార్యక్రమాన్ని నిర్వహించారు ఖరీఫ్ పంటలో ఏ విధంగా ఎరువులు, మందుల వాడకం, చీడపీడ పురుగుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వ్యవసాయ అధికారి రామకృష్ణుడు పలు సూచనలు. చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ భాస్కర్, రైతులు చలపతి, గుర్రం నరేష్, కేశన్న సన్నప్పయ్య, కరీం, సోంపల్లి రామాంజనేయులుపాల్గొన్నారు.

30న బియ్యం, బేడలకు వేలం పాట

విశాలాంధ్ర–ఉరవకొండ : ఈనెల 30వ తేదీన పెన్నహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ఆవరణలో ఉదయం 10 గంటలకు స్వామివారికి భక్తులు సమర్పించుకొన్న బియ్యం, బేడలను (కలగలుపు) వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి సాకే రమేష్ బాబు తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వేలం పాటలలో పాల్గొనదలచిన వారు రూ.10 వేల డిపాజిట్ చెల్లించి పాల్గొనాలన్నారు.

వైసీపీ సీనియర్ నాయకుడు ఖాజా హుస్సేన్‌కు నివాళి ..

విశాలాంధ్ర–యాడికి : మండల పరిధిలోని కూర్మాజీ పేట గ్రామానికి చెందిన వైసీపీ సీనియర్ నాయకులు లారీ ఓనర్ ఖాజాహుస్సేన్ (మెంటల్ ఖాజా) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. సమాచారం తెలియడంతో యాడికి వైకాపా మండల కన్వీనర్ సంజీవ రాయుడు రాయలచెరువు వైసిపి సీని యర్ నాయకుడు తలారి నాగేష్, ఉపసర్పంచ్ ప్రవీణ్ భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

అంతర్జాతీయ మానవ హక్కుల సంరక్షణ కమిషన్ సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ అర్షద్

విశాలాంధ్ర–గుత్తి : పట్టణానికి చెందిన వ్యాపారవేత్త హెచ్ఎం.మహమ్మద్ అర్షద్‌ని ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గుత్తి పట్టణ సంయుక్త కార్యదర్శిగా నేషనల్ ప్రెసిడెంట్ హాజీ మహమ్మద్ ముజాహిద్, నేషనల్ చైర్మన్ షోయబ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహమ్మద్ అర్షద్ మాట్లాడుతూ నా మీద నమ్మకం తో పట్టణ సంయుక్త కార్యదర్శి పదవి ఇచ్చినందుకు ఎల్లప్పుడూ గుత్తి ప్రజలకు అందుబాటులో ఉంటానని, నా దృష్టికి ఏదైనా సమస్య తీసుకుని వస్తే కచ్చితంగా పరిష్కరించే విధంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని.. త్వరలో గుత్తి పట్టణ కమిటీలు ఏర్పాటు చేస్తానని తెలిపారు.

గూగూడులో ముగిసిన వేలం పాట

విశాలాంధ్ర–నార్పల: గూగూడు గ్రామంలో శ్రీ కుళ్లాయి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గ్రామ సచివాలయంలో బుధవారం వాహనాల గేటు వసూలు చేయుటకు డిఎల్‌పిఓ విజయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వేలం పాట నిర్వహించారు. గూగూడు గ్రామానికి చెందిన పెద్ద ఓభయ్యా గారి రామకృష్ణ రూ. 2,60000తో దక్కించుకున్నారని పంచాయతీ సెక్రటరీ కీర్తన తెలిపారు. బ్రహ్మోత్సవాల ఏర్పాట్లలో భాగంగా తాగునీటి సరఫరా, భక్తుల స్నానాల గురించి, డ్రైనేజీ వ్యవస్థనుఇంచార్జ్ సెక్రెటరీ శ్రీనివాసులు (బొందలవాడ గ్రామ సెక్రెటరీ),ఆర్‌డబ్లుఎస్ ఇంజనీర్ జనార్ధన్, గ్రామ సెక్రెటరీ కీర్తన పరిశీలించారు.

అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలు పరిష్కరించాలి..

ప్రభుత్వానికి వినతి...

విశాలాంధ్ర–గుత్తి: అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు కోరారు. బుధవారం పట్టణ శివారులో చెరువు కట్ట ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద గుత్తి అగ్రిగోల్డ్ బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్రిగోల్డ్ కస్టమర్స్, ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు అనంతపురం జిల్లా అధ్యక్షులు బి నారాయణప్ప గుత్తి మండల అగ్రిగోల్డ్ బాధిత బాధ్యులు కమలాకర్ రెడ్డి మాట్లాడుతూ మరొక 15 మంది అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టాలని అదేవిధంగా రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేసి ఆస్తుల వెరిఫికేషన్ చేసి స్పెషల్ కోర్టు ద్వారా పరిష్కరించాలని ప్రధాన కార్యదర్శి కోరారు. అలాగే కమిటీలతో కాలయాపన చేయకుండా వెరిఫికేషన్‌లో జాప్యంచేయకుండా కాల పరిమితిలో అగ్రిగోల్డ్ బాధితుల సమస్యను పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు ప్రభుత్వం ఎక్కడైనా నిర్లక్ష్యం వహించిన జాప్యంచేసిన మనమందరం ఐక్యంగా ఉండాలని అవసరమైతే మన ఉద్యమానికి కూడా సిద్ధంగా ఉండాలని సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పెద్దవడుగూరు మండలం అగ్రిగోల్డ్ బాధితులు సత్య గోవిందయ్య, శ్రీకాంత్, గుత్తి పట్టణ బాధితులు సంపత్ కుమార్, టైలర్ లక్ష్మీపతి, భగవాన్ బాబు తదితరులు పాల్గొన్నారు. గుంతకల్లులోనూ సమావేశం నిర్వహించారు.

కాలయాపన చేయొద్దు ..

విశాలాంధ్ర–తాడిపత్రి: పట్టణంలోని బుగ్గ రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ అనంతపురం జిల్లా అధ్యక్షుడు బి.నారాయణప్ప అధ్యక్షతన అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, అగ్రిగోల్డ్ బాధ్యులతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథులు అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు, వ్యకాసం జిల్లా అధ్యక్షుడు టి.రంగయ్య మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితుల సమస్యల పరిష్కారానికి కమిటీలకే పరిమితం కాకుండా జాప్యం చేయకుండా ఒక కాలపరిమితి నిర్ణయించి సమస్యలను పరిష్కరించాలని కోరారు. నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమానికి సమాయత్తమవుతామని హెచ్చరించారు. సమావేశానికి అగ్రిగోల్డ్ కస్టమర్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

విష జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర–యాడికి: యాడికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోన ఉప్పలపాడు గ్రామంలో బుధవారం యాడికి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరమేశ్వర్ ఆధ్వర్యంలో తాడిపత్రి మలేరియా సబ్ యూనిట్ అధికారి శ్రీనివాసులు మలేరియా నివారణ మాసం సందర్భంగా కోను ఉప్పలపాడు హైస్కూల్ పిల్లలతో విష జ్వరాలపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాసులు మాట్లాడుతూ పిల్లలకు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, చికెన్ గునియా విష జ్వరాలు రాకుండా ఇంటింటికి వెళ్లి ఫీవర్ సర్వే నిర్వహించి గ్రామంలోని ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత గురించి వివరించారు. టెంకాయ బొండాల్లో, టీ కప్పుల్లో, పాత టైర్లను నిల్వ ఉన్న నీటిని పారబోయించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఉపాధ్యాయులు సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్ ఏఎన్ఎం రాజామణి మేల్ హెల్త్ అసిస్టెంట్ మద్దిలేటి ఆశ కార్యకర్త ఎస్తేరు రాణి పాల్గొన్నారు.

గర్భిణిల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ ..

విశాలాంధ్ర–అనంతపురం: జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న వైద్య అధికారులకు గర్భిణిల ఆరోగ్యంపై ఇంటిగ్రేటెడ్ హై రిస్క్ ప్రెగ్నెన్సీ మేనేజ్మెంట్ ప్రోటోకాల్స్‌పై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహిం చారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఈబి దేవి, వైద్య శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కామేశ్వర ప్రసాద్ మాతృ, శిశు మరణాల నివారణపై తగు సూచనలు చేశారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీలు ఎలా నివారించాలని వివరించారు. కార్యక్రమంలో డిస్టిక్ ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ పి.యుగంధర్, డా.అనుపమా జేమ్స్, డా శ్రీనివాస్ రెడ్డి, డా.విష్ణుమూర్తి,సిబ్బంది డిఎస్ వి.రాజు, డిస్టిక్ మేనేజర్ వ్యాక్సిన్స్ స్టోర్, శ్యాముల్, పీహెచ్సీ వైద్యాధికారులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

నీటి సరఫరా సక్రమంగా చేపట్టండి

మున్సిపల్ కమిషనర్ జబ్బార్‌మియా..

విశాలాంధ్ర–గుత్తి: పట్టణంలో నీటి సరఫరా, పైపులైన్ లీకేజీ పనులపై ప్రత్యేక వాటర్ సరఫరా డ్రైవ్‌ను మునిసిపల్ కమిషనర్ బి.జబ్బార్ మియా, డి.ఈ.ఈ హేమచంద్ర తనిఖీ చేశారు. వర్కర్ సిబ్బంది ద్వారా వార్డులలో నీరు వృధా కాకుండా పైపు లీకేజీలు ఉన్న ప్రాంతాలలో త్వరితగతిన పనులను పూర్తి చేసి నీటి సరఫరాను సక్రమంగా చేపట్టాలని ఆదేశించారు. మోటార్ మరమ్మతులు ఎప్పటికప్పుడు చేయించాలని, వాటర్ ట్యాంక్ లు ఎప్పటి కప్పుడు శుభ్రపరచాలని సెక్రెటరీలకు సూచించారు. కాలువల సమీపంలో ఉన్న పైపులలో నీరు కలుషితం కాకుండా జాగ్రత్తగా చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఈ హరికిరన్, సెక్రెటరీలు, మునిసిపల్ సిబ్బంది, వర్కర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటిపిఆర్ఐ విజయకేతనం..

విశాలాంధ్ర–జేఎన్టీయూఏ: నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ 2025 ప్రవేశ పరీక్షలో జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వ విద్యాలయం అనుబంధ కళాశాల ఓటిపి ఆర్ఐ విద్యార్థులు విజయకేతనం ఎగరవేశారు. ప్రవేశ పరీక్షలో అఖిల భారత స్థాయిలో ర్యాంకులు సాధించారని సంస్థ సంచాలకులు ఆచార్య శ్రీ జీవి సుబ్బారెడ్డి , ప్రిన్సిపల్ డాక్టర్ సి గోపీనాథ్ తెలిపారు. కె.గురుచరణ్ (అఖిల భారత స్థాయి ర్యాంకు: (793), డి.హేమంత్ కుమార్ (1561),జి దేవి ప్రియ (2187), ఎస్ కుష్వంత్ (3205), బి.ఆర్తి (3527), కె.సాయి కిరణ్ (5124), కె.హేమంత్ (5254) ఫలి తాలను సాధించిన విద్యా ర్థులను కళాశాల డైరెక్టర్, ప్రిన్సి పల్, అధ్యాపక బృందం అభినందనలు తెలిపారు.

సమయపాలన పాటించని అసుపత్రి సిబ్బంది

విశాలాంధ్ర–బొమ్మనహాళ్ : మండలంలోని శ్రీధరఘట్ట గ్రామంలో ప్రాథమిక ఆసుపత్రి సిబ్బంది సమయపాలన పాటించడం లేదని స్థానిక టీడీపీ యువజన నాయకులు ఆందోళన చేశారు. బుధవారం టీడీపీ యువనాయకుడు రవిచంద్ర సాగర్ ఆధ్వర్యంలో యువకులు ఆసుపత్రిని సందర్శించి సిబ్బంది పనితీరుపై మండిపడ్డారు. సిబ్బంది ఆలస్యంగా రావడం మధ్యాహ్నంకే వేళ్లి పోతున్నారని వైద్యాధికారి కుమారాజు దృష్టికి తీసుకేళ్లి అసుపత్రి ముందు అందోళన చేశారు. సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో రోగులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఉదయం 12 గంటలకు వచ్చి మద్యాహ్నం 3 గంటలకే వెళ్లి పోతున్నారని ఆరోపించారు. సిబ్బంది పనితీరు మార్చుకోకపోతే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకేళా బిమని హెచ్చారించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ యువనాయకులు అర్మీ నాగరాజు, అనిల్, పురందర, రమేష్, తిప్పేస్వామి, సందీప్, గౌనూరు నాగరాజు తదితరలు పాల్గొన్నారు.

ఉపాధి కూలీల సంఖ్య పెంచండి..

విశాలాంధ్ర–కూడేరు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు ఉపాధి హామీ సిబ్బందికి సమీక్ష సమావేశం బుధవారం అధికారులు ఏర్పాటు చేశారు. ఎంపీడీవో కుళ్లాయి స్వామి, ఏపీవో పోలేరయ్య మాట్లాడుతూ కూడేరు మండలానికి ప్రతి దినము 2800 మంది వేతనదారు లకు ఉపాధి పనులుకల్పించవలసి ఉండగా 831 మందికి మాత్రమే పనులను కల్పిస్తున్నారని కూలీలను సంఖ్యను పెంచాలని,లేనియెడల సదరు సిబ్బందిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు,

కంది, ఆముదం పంటలు సాగు చేయండి

విశాలాంధ్ర– కళ్యాణదుర్గం: ఖరీఫ్ లో వేరుసెనగకు బదులుగా కంది , ఆముదం పంటలు సాగు చేసి అధిక రాబడును సాధించాలని రైతులకు వ్యవసాయ అధికారి శ్రావణ్ కుమార్ సూచించారు బుధవారం మండల పరిధిలోని నారాయణపురంలో పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన పాల్గొని రైతులకు పలు సూచనలు సలహా ఇచ్చారు. రైతులు వేరుశనగ , కంది , ఆముదం పంటలు సాగు చేసుకున్నప్పుడు మేలైన కొత్త రకాలు ను మాత్రమే ఎంచుకోవాలని కోరారు. వితన శుద్ధి క్లోరిపై అనే నీటిమందు కేజీ విత్తనానికి రెండు మిల్లీలు కలుపుకొని తర్వాత ఏం ఫార్టీ ఫైవ్ మూడు గ్రాములు ఒక కిలో విత్తనానికి కలుపుకొని విత్తగున్నట్లయితే పంట ఎదుగుదశలో 25 రోజులు వరకు రక్షక ఉంటుందన్నారు. కంది పంట విత్తుకునేటప్పుడు రైజోబియం కల్చర్ 200 గ్రాములు నాలుగు కిలో విత్తనానికి కలుపుకొని విత్తుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి, ఉద్యాన అధికారి కృష్ణ తేజ, సెరికల్చర్ అధికారి నాగేంద్ర పాల్గొన్నారు.

టీబీ నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యం..

విశాలాంధ్ర–కణేకల్లు: దేశవ్యాప్తంగా టీబీ ముక్త్ భారత అభియాన్ క్షయ సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ తో ముందుకు సాగుతున్నట్లు ఎస్ టి ఎల్ ఎస్ సత్యనారాయణ, టీబీ సూపర్వైజర్ అశోక్ పేర్కొన్నారు. కనేకల్ పట్టణంలో బుధవారం జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. సత్యనారాయణ మాట్లాడుతూ క్షయ వ్యాధిగ్రస్తులు ప్రతి ఒక్కరు తరచూ ఆరోగ్య కేంద్రానికి వచ్చి ఆరోగ్య పరీక్షలు చేయించుకు అవసరమైన మందులు వాడాలని వైద్యులు తెలిపారు. జ్వరం దగ్గు పడిశం ఆకలి లేకపోవడం బరువు తగ్గడం లాంటివి వ్యాధి లక్షణాలుగా తెలిపారు.

పీడీ కేశవమూర్తికి ఘనంగా వీడ్కోలు

విశాలాంధ్ర–రాప్తాడు: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ లో గత ఎనిమిదేళ్లుగా ఫిజికల్ డైరెక్టరుగా పనిచేసే ఎంతోమంది విద్యార్థులను రాష్ట్ర, దేశ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన పిడి ఎస్. కేశవమూర్తికి బుధవారం ఘనంగా వీడ్కోలు పలికారు. రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాల్, మండల కన్వీనర్ పంపు కొండప్ప, గంగలకుంట రమణ, హెచ్ఎం రాజేశ్వరి రాజేశ్వరి పాఠశాల కమిటీ చైర్మన్ గంజి లక్ష్మి దేవి, వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, సీనియర్ క్రీడాకారులు ఆదినారాయణ, చైతన్య, తరుణ్, నగేష్ సన్మానించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

ప్రియుడిని ఉసిగొల్పి భర్తను హత్య చేయించిన భార్య

6 గంటల వ్యవధిలోనే హత్య కేసు ఛేదింపు

విశాలాంధ్ర - అనంతపురం రూరల్: తన వివాహేతర సంబంధానికి అడ్డు ఉండకూడదని ప్రియుడిని ఉసిగొల్పి భర్తను హత్య చేయించిన భార్య. బుధవారం అనంతపురం మండలం అక్కంపల్లి- రాచానపల్లి మధ్యలో కుమ్మర నరసాపురం సురేష్ బాబు హత్యకు గురయ్యాడు. హత్య కేసుకు సంబందించి 6 గంటల వ్యవధిలోనే అనంతపురం రూరల్ పోలీసులు ఛేదించారు. వివరాలను డీఎస్పీ వెంకటేశులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. కుమ్మర నరసాపురం సురేష్ బాబు స్థానిక కళ్యాణదుర్గం రోడ్‌లో హెూటల్ పెట్టుకొని జీవనము సాగిస్తున్నాడు. ఇతని భార్య అనిత స్థానిక మొదటి రోడ్ లో ఉన్న ఓ హెూటల్ లో పని చేస్తోంది. ఈమెకు 2 నెలల కిందట బాబా ఫకృద్దీన్ తో పరిచయము ఏర్పడింది. ఇతను 10 సంవత్సరాల కిందట ...స్వగ్రామమైన గొరదిండ్ల నుండీ స్థానిక సదాశివ కాలనీకి కుటుంబం సహా మకాం మార్చాడు. పండ్లు బండిలో వేసుకుని ఊరూరు తిరుగుతూ వ్యాపారం చేసుకుంటున్నాడు. ఈ క్రమంలో... అనిత, బాబా ఫకృద్దీన్‌ల మధ్య వివాహేతర సంబంధం మొదలైంది. భర్త సురేష్ బాబుకు అనుమానం కల్గింది. భార్యను తాగొచ్చి వేధించేవాడు. వివాహేతర సంబంధానికి అడ్డు తగులుతున్న భర్తను ఎలాగైనా కడతేర్చితే ఇద్దరం సంతోషంగా ఉండొచ్చని ప్రియుడికి చెప్పింది. ప్రతీరోజు రాత్రి హెూటల్ మూసేసి తన భర్త టూవీలర్ పై ఇంటికొస్తారని... ఆ సమయంలో అతనిని చంపితే సరిపోతుందని కుట్ర పన్నింది. ఇందుకు సరే అని అంగీకరించిన బాబా ఫకృద్దీన్ నిన్న వ్యాపారం నిమిత్తం మార్తాడు గ్రామానికి వెళ్లాడు. ఆ సందర్భంగా ఇతనికి అనిత ఫోన్ చేసి ఎలాగైనా ఈరోజు చంపాలని సూచించింది. రాత్రి 11 గంటల ప్రాంతంలో నివాస ప్రాంతమైన సదాశివకాల నీకి సురేష్ బాబు టూవీలర్ పై బయల్దేరాడు. మార్గ మధ్యలో బాబా ఫకృద్దీన్ అటాక్ చేశాడు. ఖాళీ సీసా సురేష్ బాబుపై విసిరాడు. వెంట తీసికెళ్లిన స్క్రూడ్రైవర్‌తో పొడిచి ఆతర్వాత బండరాయితో బాది చంపాడు. అక్కడి నుండీ పరారయ్యాడు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 26, జూన్ 2025

పని సర్దుబాటులో ఉపాధ్యాయులను కేటాయించండి

డీఈఓకు ఎస్టీయూ నాయకుల వినతి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పని సర్దుబాటులో భాగంగా జిల్లా వ్యాప్తంగా అవసరమున్న పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించాలని బుధవారం ఎస్టియు సంఘం తరపున జిల్లా విద్యాశాఖ అధికారి కిష్టప్పకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గజ్జల హరి ప్రసాద్ రెడ్డి, కోనంకి చంద్రశేఖర్ మాట్లాడుతూ పాఠశాలల పునర్విభజన ప్రక్రియలో భాగంగా ఉపాధ్యాయుల సాధారణ బదిలీల అనంతరం జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోని అధిక సంఖ్యలో ఏకోపాధ్యాయ పాఠశాలలు, పిల్లల సంఖ్య పెరిగిన పాఠశాలలు ఉన్న సందర్భంగా పని సర్దుబాటులో భాగంగా ఉపాధ్యాయులను కేటాయించాలని తెలిపారు. మున్సిపల్ పాఠశాలలలో పదోన్నతుల వల్ల చాలా పాఠశాలలు ఉపాధ్యాయుల కొరత ఎదుర్కొంటున్నాయని, దీంతో విద్యార్థులకు నాణ్యమైన విద్య కొరవడుతున్నదని, ఏకోపాధ్యాయ పాఠశాలలలో ఉపాధ్యా యుడు సెలవుపెడితే ఆ పాఠశాలలకు ఉపాధ్యాయుల సర్దుబాటు చేయడం మండల విద్యాధికాదులకు ఇబ్బంది కరంగా ఉందని, విద్యార్థులకు విద్య కుంటుపడుతున్నదని తెలిపారు. అప్డేట్ అయిన ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యా యులకు, పిఎస్ హెచ్ఎం లకు, ఆదర్శ ప్రాథమిక పాఠశాలలో కొత్తగా క్రియేట్ చేసిన పోస్టులకు వెంటనే పొజిషన్ ఐడీలను క్రియేట్ చేసి వారికి సకాలంలో జీతాలు అందేలా చూడాలన్నారు. పదవ తరగతి మూల్యాంకన విధులకు హాజరైన ఉపాధ్యాయులకు స్పాట్ వాల్యుయేషన్ బకాయిలు త్వరితగతిన చెల్లించాలని, సాల్ట్, ఎఫ్ఎల్ఎన్ శిక్షణా తరగతులు సెలవు రోజుల్లో నిర్వహించా లని తెలిపారు. ఎంటిఎస్ ఉపాధ్యాయులను వారి నివాస ప్రాంతాలకు దగ్గర మండలాలలో నియమించాలని తెలిపారు. ఉపాధ్యాయ బదిలీలను పకడ్బందీగా నిర్వహించినందుకు జిల్లా డీఈఓను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ రాష్ట్ర ఆర్థిక కమిటీ సభ్యులు బి .ఎన్. ప్రసాద్ జిల్లా కార్యదర్శి సంపత్ కుమార్, రవిచంద్ర, కొత్తచెరువు మండల అధ్యక్షుడు శివయ్య, జిల్లా కౌన్సిల్ మెంబర్ అనిల్ కుమార్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఆడుదాం.. ఆంధ్రపై విజిలెన్స్ విచారణ..

విశాలాంధ్ర-గుడిబండ : గత ప్రభుత్వ హయాంలో అమలు చేసిన ఆడదాం ఆంధ్ర పతకంపై విజిలెస్ విచారణ ప్రారంభమైంది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మండలంలోని అన్ని గ్రామపంచాయతీ కార్యదర్శులతో విజిలెన్స్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సద్గురు సబ్ ఇన్స్పెక్టర్ గోపాల్ ప్రత్యేకంగా సమావేశం నిర్వహించారు. మండలంలోని 14 గ్రామాలు సచివాలయాలలోని ఆడదాం ఆంధ్ర పథకంలో భాగంగా ఒక్కొక్క గ్రామ సచివాలనికి 10000 గుడిబండ గ్రామపంచాయతీ 25000 చొప్పున మండలానికి మొత్తం 1,55,000 మంజూరయ్యాయి ఈ పథకంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామ సచివాలయంలకు వాలీబాల్ క్రికెట్ బాస్కెట్ బాల్ ఆటగాళ్ల కోసం ష మొదలైన కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా గ్రామ సచివాలయ మంజూరైన నిధులు కిట్లు ఎలా వినియోగించారు. ఆ కిట్లను పూర్తిగా పంపిణీ చేశారా లేదా ఇంకా ఏమైనా మిగిలాయా అని విచారించి పంచాయతీ కార్యదర్శులు నుండి రాతపూర్వకంగా రిపోర్ట్ తీసుకున్నారు. సిఐ సద్గురు మాట్లాడుతూ ఆడదాం ఆంధ్ర కార్యక్రమంలో మండలానికి నిధులు కిట్లపై విచారించామని, ఇక్కడ పంచాయతీ కార్యదర్శులు ఇచ్చిన రిపోర్టులను ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో డాక్టర్ పి కేశవరెడ్డి డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డు బాధితుల అవగాహన సదస్సును జయప్రదం చేద్దాం

అసోషియేషన్ నియోజకవర్గ అధ్యక్షులు హాజీ అత్తార్ మహబూబ్ బాష

విశాలాంధ్ర-కదిరి: ఈ నెల 28వ ఎన్జీవో హోమ్ లో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల అవగాహన సదస్సును జయ ప్రదం చేయాలని అగ్రీ గోల్డ్ నియోజకవర్గ అసోషియేషన్ అధ్యక్షులు హాజీ అత్తార్ మహబూబ్ బాష తెలిపారు.గురువారం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 28న జరిగే ఈ సమావేశానికి రాష్ట్ర కమిటీ అసోషియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి రావు,ఉపాధ్యక్షులుసిద్దేశ్వర, అనంతపురం జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు నారాయణప్ప హాజరై అగ్రిగోల్డ్ బాధితుల సమస్యలపై,వాటి పరిష్కారంపై అవగాహన ఉంటుందని తెలిపారు. నియోజకవర్గంలోని అగ్రిగోల్డ్ బాధితులు,కస్టమర్లు, ఏజెంట్లు హాజరై జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోఅసోసియేషన్ కార్యదర్శి ఆనంద బాబు,కోశాధికారి ఉత్తన్న, ఉప కార్యదర్శి వెంకటేష్, సిపిపి నియోజక వర్గ కార్యదర్శి పవన్ కుమార్,పట్టణ కార్యదర్శి లియాఖత్ అలీ పాల్గొన్నారు.

9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జయప్రదం చేద్దాం

ఏఐటీయుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్

విశాలాంధ్ర -హిందూపురం : పట్టణంలోని ఇందిరా పార్క్ నందు పట్టణ సమితి సమావేశం పట్టణ కార్యదర్శి మారుతి రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కనిశెట్టిపల్లి వినోద్ కుమార్, జిల్లా కోశాధికారి డి.బాబు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్ర కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, జులై 9వ తేదీన సార్వత్రిక సమ్మెకు పిలుపు ఇవ్వడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ పని గంటలను 8గంటల నుండి 12 గంటలకు పెంచడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. స్కీం వర్కర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కేంద్ర ప్రభుత్వ సంస్థలను ప్రైవేటుపరం చేయటాన్ని వ్యతిరేకిస్తూ, రైతులకు పంట గిట్టుబాటు ధరలు కల్పించి, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలని, ఉపాధి హామీ పథకాన్ని పట్టణ ప్రాంతాల్లో వర్తింప చేసి రోజుకు రూ.500 లు దిన కూలి చెల్లించాలని సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ అధ్యక్షులు జబీవుల్లా, ఆటో యూనియన్ తాలూకా అధ్యక్షులు సమీవుల్లా, కార్యదర్శి నౌషాద్, ఉప ప్రధాన కార్యదర్శి జియావుల్లా, ఉపాధ్యక్షులు జిలాన్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు ముత్యాలప్ప, కార్యదర్శి సిద్ధగిరి సురేష్, కోశాధికారి ఈరప్ప, గొల్లపల్లి వాటర్ వర్కర్ యూనియన్ నాయకులు రమేష్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-చిలమత్తూరు : ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ చొరవతో చిలమత్తూరు మండలంలో నలుగురు వ్యక్తులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య చేతులమీదుగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిలమత్తూరు మండలం కన్వీనర్ శ్రీనివాసులు, కోఆర్డినేటర్ రంగారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు గౌరీ శంకర్, అంజనప్ప,లక్ష్మీనారాయణ యాదవ్, నందీష్ ,విశ్వనాథ్ రెడ్డి, నారాయణస్వామి, రామాంజనేయులు, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ కార్యదర్శి నాగరాజు మృతి బాధాకరం

సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం.వేమయ్య యాదవ్

విశాలాంధ్ర- చెన్నేకొత్తపల్లి: చెన్నె కొత్తపల్లి సీపీఐ మండల కార్యదర్శి నాగరాజు మృతి బాధాకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎం. వేమయ్య యాదవ్ తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీలో సుదీర్ఘకాలం అనేక పోరాటాలలో పాల్గొని నేడు మన మధ్య అయన లేకపోవడం బాధాకరమన్నారు. ఈ సందర్భంగా పార్టీ కోసం ఆయన చేసిన సేవలను కొనియాడారు.నాగరాజు మృతి పట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ఘనంగా సంవిధాన్ హత్యాదివస్

విశాలాంధ్ర-ధర్మవరం: స్థానిక కే. హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల మధ్య సంవిధాన్ హత్య దివస్‌ను ఎన్.ఎస్.ఎస్.యూనిట్ డా.బి.గోపాల్ నాయక్, ప్రోగ్రాం అధికారి అధర్యంలో, కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ 1975 జూన్ 25 నుండి మార్చి 1977 వరకు దేశంలోఎమర్జెన్సీని విధించడం ద్వార ప్రజాస్వామ్యం హరించబడినట్లు అయింది అని తెలిపారు. వ్యక్తిగత స్వేచ్ఛా, వాక్స్వతంత్రం, పత్రిక స్వేచ్ఛ, సమవేశపు హక్కులను ప్రజాస్వామ్యంలో పునరుద్ధరించడానికి చేసిన పోరాట స్ఫూర్తిగా "సంవిధాన్ హత్య దివాస్" జరుపుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.ఎస్. చిట్టెమ్మ, ,డా.బి.త్రివేణి, డా ఎస్. షమీఉల్లా, ఎ. కిరణ్ కుమార్ వి.హైమావతి, ఎం.పుష్ప, టి.సరస్వతి, బి.ఆనంద్, జి.మీనా, జి.ధనుంజయ, అధ్యాపకేతర సిబ్బంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

చేనేత కార్మికునికి ఆర్థిక చేయూత..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని మూడవ వార్డ్ శాంతినగర్ లో గల విమర్శ ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. దీంతో ఆ కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలన్న తపనతో శంకర్ బ్రదర్స్ - వారు 20 వేల రూపాయలు, చింత కుమార్ వారు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాతలు మాట్లాడుతూ ఈ కుటుంబాన్ని ప్రభుత్వము, దాతలు అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రేగాటిపల్లి సురేష్ రెడ్డి

విశాలాంధ్ర-ధర్మవరం: మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని ధర్మవరం పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగాటిపల్లి సురేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలోని పలు సమస్యలపై అధినేతకు విన్నవించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి బలోపేతానికి కృషి చేయాలని తనకు జగన్మోహన్ రెడ్డి తెలపడం జరిగిందని తెలిపారు.

ట్రిబుల్ ఐటీకి ముగ్గురు గోరంట్ల విద్యార్థులు ఎంపిక

విశాలాంధ్ర- గోరంట్ల: ఇటీవల పదవ తరగతిలో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన గోరంట్ల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు డీకే హేమంత్ కుమార్ 589, ఎం విష్ణువర్ధన్ 589, ఎం తేజేంద్ర 580 మార్కులతో ఉత్తీర్ణత సాధించారు, వారికి నూజివీడు ట్రిపుల్ ఐటీ కి ఎంపికైనట్లు ప్రధానో పాధ్యాయులు బి ఈశ్వర్ ప్రసాద్ తెలిపారు, ఈ సందర్భంగా బుధవారం విద్యార్థులను పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బి.ఈశ్వర్ ప్రసాద్ మరియు అధ్యాపక బృందం విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు, ప్రధానో పాధ్యాయులు ఈశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరం కూడా ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా విద్యార్థుల కృషి చేయాలని అలాగే తల్లిదండ్రులకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తెచ్చి సమాజానికి ఉపయోగ పడే విధంగా ఉండాలని సూచించారు.

సీఎం సభకు స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: జూలై 5వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, కొత్తచెరువుకు విచ్చేస్తున్నందున జూనియర్ కళాశాల మైదానాన్ని బుధవారం ఎస్పీ విరత్న, పరిశీలించారు. విద్యార్థుల తల్లిదండ్రులతో వారు మాట్లాడ తారన్నారు. ఇక్కడ బహిరంగ సభ జరుగుతు న్నందున ఇక్కడ నిర్వహించాల్సిన ఏర్పాట్లను అలాగే భద్రతను పరిశీలించారు వేదికను ఏర్పాట్లను త్వరలో సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్, సిఐలు మారుతి శంకర్, బాలసుబ్రమణ్యం రెడ్డి, సురేష్, ఇంచార్జ్ తాహసిల్దార్ బాలాంజనేయులు, ఎంఈఓ జయచంద్ర పాల్గొన్నారు.

సచివాలయ ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ కల్పించండి

నల్ల బ్యాడ్జితో నిరసన...

విశాలాంధ్ర-ధర్మవరం: సచివాలయ ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ కల్పించాలని, ఉద్యోగుల సమస్యలపై తక్షణమే కమిటీ వేయాలని కోరుతూ సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, ఇంజనీర్ విభాగం అసిస్టెంట్ నాయకులు రాజకుమార్, డిజిటల్ అసిస్టెంట్ నాయకులు తుకారాం మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులందరికీ పదోన్నతి కల్పించాలని, 9 నెలల పెండింగ్ అరియర్స్ తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పదోన్నతులు ఇచ్చిన తర్వాతనే బదిలీ ప్రక్రియ చేపట్టాలని వారు తెలిపారు. సచివాలయ శాఖకు చట్టబద్ధత కల్పించాలని, పెండింగ్ నేషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే ఇవ్వాలని, రేషనలైజేషన్ కి ముందే ఉద్యోగాలకు క్లారిటీ ఇవ్వాలని, జాబ్ చాట్ వెంటనే ప్రకటించాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో సాయి మనోహర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సచివాలయ ఉద్యోగులుగా తాము నల్ల బ్యాడ్జితో ర్యాలీ నిర్వహించి మానవహారంలో మా సమస్యలను తెలపడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లేపాక్షి ఎంపీడీఓ కార్యాలయం వద్ద ..

విశాలాంధ్ర-లేపాక్షి: గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ప్రమోషన్లు లేకుండా, సీనియారిటి జాబితా విడుదల చేయకుండా, ఖాళీలు చూపకుండా పైరవీలతో ఉద్యోగుల బదలీల చేయడంపై సచివాలయ ఉద్యోగులు బుధవారం సాయంత్రం నిరసన వ్యక్తం చేసారు. ఈ మేరకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఈఓఆర్డి నాగరాజు, ఏఓ కుళ్లాయప్పలకు వినతి పత్రంను సమర్పించారు.

సొంత మండలంలోనే పోస్టింగులివ్వాలి

విశాలాంధ్ర-బత్తలపల్లి: గ్రామ సచివాలయ ఉద్యోగులకు స్థానికతను పంచాయతీ యూనిట్‌గా పరిగణించి, సొంత మండలంలోనే పోస్టింగ్‌లు ఇవ్వాలని కోరుతూ మండలంలోని అన్ని సచివాలయాల సిబ్బంది బుధవారం ఎంపీడీఓ నరసింహ నాయుడుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.05ను సవరించాలన్నారు. ప్రస్తుతం ఉన్న నిబంధనల వల్ల ఉద్యోగులు తమ సొంత ప్రాంతాలకు దూరంగా పనిచేయాల్సి వస్తోందని, ఇది అనేక వ్యక్తిగత, వృత్తిపర ఇబ్బందులకు దారితీస్తోందని వివరించారు. స్థానికతను పంచాయతీ యూనిట్‌గా గుర్తిస్తే, ఉద్యోగులు తమ సొంత మండలంలోనే పనిచేసి మెరుగైన సేవలందిస్తారని తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, తగిన పరిష్కారం చూపాలని కోరారు.

29న ఉచిత సంతాన సాఫల్య వైద్య శిబిరం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్, బాబా దేవాలయం వద్ద గల స్పందన హాస్పిటల్‌లో ఈనెల 29వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత సంతాన సాఫల్య, గర్భకోశ వ్యాధుల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ వై. సోనియా తెలిపారు. సంతానం కలుగని దంపతులను పరీక్షించడం, అవసరమైన వారికి స్కానింగ్ నిర్వహించి, సలహాలు చికిత్స సూచించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా గర్భకోస వ్యాధులు కలవారికి కూడా ఉచితంగా పరీక్షించడం జరుగుతుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఉచిత ఊపిరితిత్తుల, చాతి జబ్బుల వైద్య శిబిరం:: పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద గల స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఈనెల 29వ తేదీ ఆదివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత ఊపిరితిత్తుల, ఛాతి జబ్బుల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్. బషీర్, డాక్టర్. సోనియా తెలిపారు. ప్రఖ్యాత వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచంద్ర ఈ శిబిరంలో రోగులకు చక్కటి వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యమును కాపాడుకోవడంలో పాటించాల్సిన పద్ధతులను తెలియజెప్పడం జరుగుతుందన్నారు. మందులను ఉచితంగా అందజేస్తామని వెల్లడించారు. అన్ని అవసరమైన పరీక్షలకు 50 శాతం రాయితీ కూడా కల్పించబడుతుందని తెలిపారు. ఉచిత వైద్య శిబిరములను పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని చక్కటి ఆరోగ్యాన్ని పొందాలని వారు తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9441069900కు గాని 9441062200 కు 9908708880కు గాని, 85008588 88 కు సంప్రదించాలన్నారు.

ఎమర్జెన్సీ పేరుతో మాజీ ప్రధాని ఇందిర చీకటి రాజ్యాన్ని నడిపారు..

విశాలాంధ్ర-ధర్మవరం: ఎమర్జెన్సీ పేరుతో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ చీకటి రాజ్యాన్ని నడిపిందని ఏబీవీపీ నాయకులు తెలిపారు. బుధవారం పట్టణంలోని కేహెచ్ డిగ్రీ కళాశాలలో సెమినార్ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్ఎస్ఎస్ జిల్లా ప్రాంత ప్రచారకు వీరప్రసాద్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమర్జెన్సీ దేశానికి పట్టిన పెనుభూతమని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ నియంతృత్వ ధోరణితో, ఎమర్జెన్సీ పేరుతో చీకటి రాజ్యాన్ని అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ నడపడం జరిగిందన్నారు. అప్పటి ప్రభుత్వానికి వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా వేలాదిమంది ఏబీవీపీ నాయకులులను నిర్బంధించారని తెలిపారు. పదవి కోసం ఎంతటి దారుణానికైనా ఒడిగట్టవచ్చు అని ప్రజలకు చూపించిన ఆ రోజులు అని గుర్తు చేశారు.

27న మెగా రక్తదాన శిబిరం..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని ఎన్టీఆర్, వైయస్సార్ కూడలిలో ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు మెగా రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు శిబిర నిర్వాహకులు టీరే శ్రీరాములు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ శిబిరం చౌడేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో వీర జవాన్ మురళి నాయక్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రక్తదాన శిబిరంలో రక్తదాతల ద్వారా వచ్చిన రక్తాన్ని గర్భిణీ స్త్రీలకు రోడ్డు ప్రమాద బాధితులకు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం చేయండి-ప్రాణదాతలు కావాలని తెలిపారు. ముఖ్యంగా యువతీ యువకులు ఇటువంటి రక్తదాన శిబిరాలలో పాల్గొని అధిక సంఖ్యలో రక్తదానం చేయాలని కోరారు. రక్తదానం చేయుటలో మొహమాటం, అపోహలకు తావు ఇవ్వకుండా సహకరించాలని తెలిపారు.

చట్టాలపై అవగాహన పెంచుకోండి : ఎస్పీ

విశాలాంధ్ర-కొత్తచెరువు: చట్టాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని. ఎస్పీ వి రత్న, తెలిపారు. కొత్త చెరువులోనే జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినీలతో దిశా చట్టాలపై వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్న వయసులోనే గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించడం వలన నేరాలకు పాల్పడి జీవితం అంధకారం అవుతుందన్నారు. చదువుకునే వయసులో విద్యార్థినిలు ఫేస్బుక్ దూరంగా ఉండాలన్నారు ప్రేమ ఆకర్షణ వంటి వాటి జోలికి వెళ్లకుండా చదువులపై దృష్టి కేంద్రీకరించాలని సూచించారు గురువారం అంతర్జాతీయ మాదకద్రవ్యాల నిరోధక దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చైతన్య ర్యాలీలతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు కార్యక్రమంలో డిఎస్పి విజయ్ కుమార్, సీఐలు బాలసుబ్రమణ్యం రెడ్డి, మారుతి శంకర్, సురేష్, గోపీనాథ్ రెడ్డి, ఎస్సై లింగన్న, కృష్ణమూర్తి, శక్తి టీం బృందాలు పాల్గొన్నారు.

పంటల సస్యరక్షణ చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-బుక్కపట్నం: పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని పాముదుర్తి, వెంకటాపురం గ్రామాలలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ రామసుబ్బయ్య రైతులకు పంట సస్యరక్షణ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన పంటలైన వేరుశనగ,మొక్కజొన్న పంటల సాగులో రైతులు అవలంబించాల్సిన

నూతన వ్యవసాయ విధానం, పద్ధతులు, మరియు పంటలను ఆశించే చీడపీడల నివారణ గురించి రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ, వ్యవసాయ యాంత్రీకరణ పథకాల విధి విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి నటరాజ్, ఏఈఓ, రైతు సేవకేంద్ర సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

ఎమర్జెన్సీ చీకటి అధ్యాయానికి 50 ఏళ్లు

విశాలాంధ్ర-హిందూపురం : 25-06-25 దేశ ప్రజాస్వామ్యాన్ని మంటకలుపుతూ దేశంలో భావ ప్రకటనా స్వేచ్ఛను హరిస్తూ ప్రశ్నించిన వారి అక్రమ నిర్బంధం చేసి, నల్ల చట్టాలను అమలుచేసి ధిక్కరించిన వారిని జైలులో పెట్టించిన కాంగ్రెస్ పార్టీని వారి నాయకురాలు ఇందిరాగాంధీని, చీకటిరోజులను గుర్తుచేసుకొంటూ, ఆ రోజులలో జైలు నిర్బంధానికి గురై హిందూపురం జైలులో 35 రోజులపాటు గడిపిన, వివేకానంద యోగ సెంటర్ కార్యదర్శి శ్రీ బద్రినారాయణను బుధవారం వారి కార్యాలయంలో కలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అప్పటి రోజులలో తనతో పాటు పనిచేసిన వారిని గుర్తుచేసుకున్నామని, అనేక నిర్బంధాలను ఎదుర్కొని ప్రజాస్వామ్య పునరుద్దరణకు పనిచేశామని తెలిపారు. కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఇంచార్జ్ పి డి. పార్థసారథి, అసెంబ్లీ కన్వీనర్ ఆదర్శ్ కుమార్, ఓబిసి. మోర్చా రాష్ట్ర నాయకులు కె.వి. చలపతి జిల్లా కార్యదర్శి తిరుమలేష్, సీనియర్ నాయకులు శంకర్, ఉదయ్ కుమార్, మోహన్, నాగరాజు, వెంకటరామిరెడ్డి, శేఖర్, కలిచారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-ఆగళి : మడకశిర పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గురువారం ఉదయం 10 గంటలకు నిర్వహించే మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని మడకశిర మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శిల్పావేంచుయాదవ్, శివరాముప్పలు తెలిపారు. జాబ్ మేళాకు వివిధ ప్రముఖ 28 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరవుతున్నారని.. ఈ సదవకాశాన్ని మడకశిర నియోజకవర్గ ప్రాంతంలోని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఆపద సమయంలో 100, 112 కాల్ చేయండి

డీఎస్పి శివ నారాయణ స్వామి

విశాలాంధ్ర-కదిరి: ఆపద. సమయంలో 100,112 డయ ల్ చేసి ఆపద నుండి బయట పడవచ్చునని డీఎస్పి శివ నారాయణ స్వామి, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటాచలం పేర్కొన్నారు. బుధవారం స్థానిక బాలికల పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఫోక్సో చట్టం, బి ఎన్ ఎస్ ఆక్ట్,శక్తీ టీమ్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ డివి నారాయణరెడ్డి పట్టణ ఎస్సై బాబ్జాన్,మంజుల పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

భార్య మద్యం తాగొద్దన్నందుకు ఉరేసుకొని ఆత్మహత్య

విశాలాంధ్ర-ధర్మవరం: మద్యం తాగవద్దని చెప్పడంతో భర్త క్షణిక ఆవేశంతో ఇంట్లోనే ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన ధర్మవరంలో చోటుచేసుకుంది. బుధవారం వన్‌టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపిన వివరాలు.. పట్టణంలోని మార్కెట్ వీధిలో గల ఎం. రాజేంద్రప్రసాద్ (30) డ్రైవర్‌గా ఉంటూ కుటుంబాన్ని పోషించేవాడు. కానీ ఇటీవల కొన్ని నెలలుగా మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం తాగి ఇంటికి రావడం భార్యతో గొడవ పెట్టుకోవడం లాంటివి జరుగుతూ ఉండేదని తెలిపారు. పలుమార్లు భార్య తాగడం ఆపాలని ఎంతో బ్రతిమలాడినా అతనిలో మార్పు రాలేదు. అంతేకాకుండా మద్యం తాగవద్దని అడిగితే నేను చనిపోతాను అని భర్త బెదిరించేవాడు. దీంతో ఈ నెల 24వ తేదీ నా ఇంట్లో 200 రూపాయలు తీసుకొని మద్యం తాగడానికి వెళ్లిపోయాడు., ఈ విషయంలో భార్య ఎందుకు తాగావు అని ప్రశ్నించడంతో అతను ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు. దీంతో రాత్రి తన ఇద్దరి పిల్లలతో కలిసి ఇంట్లో హాల్లో పడుకున్నాడు. ఈనెల 25వ తేదీ బుధవారం తెల్లవారుజామున మెలుకువ వచ్చిన భార్య చూడగా, భర్త కనిపించకపోవడంతో వంట రూముకు వెళ్లగా అక్కడ ఇనుప తీరుకు ఉన్న ఫ్యాన్ హుక్కుకు బెడ్ షీట్ తో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు గుర్తించింది. అనంతరం వన్ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని సీఐ తెలిపారు.

ప్రతి పౌరుడు బాధ్యతగా నడుచుకోవాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పరిటాల శ్రీరాములు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం ఎన్ఎస్ఎస్ విభాగాలు సంయుక్తంగా సంవిధాన్ హత్య దివాస్ రాజ్యాంగ హత్య దినంను కళాశాల ప్రిన్సిపల్ డా. జె వి.వి. ఎన్ కేశవరావు అధ్యక్షతన నిర్వహించారు, కళాశాల ప్రిన్సిపల్ ప్రసంగిస్తూ భారతదేశంలో 1975 జూన్ 25న రాజ్యాంగ అత్యవసర పరిస్థితిని విధించి దేశవ్యాప్తంగా ప్రజల ప్రాథమిక హక్కుల ఉల్లంఘన జరిగిందని తెలిపారు. ప్రతి భారతీయ పౌరుడు తమ హక్కులను విధులను బాధ్యతలను గుర్తించి బాధ్యతగా వ్యవహరించి దేశాభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కాంతారావు, ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ డా. యశోద రాణి, సీనియర్ అధ్యాపకులు డా. శ్రీదేవి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ప్రతాప్, హరీష్ బాబు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 26, జూన్ 2025

అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయండి

విశాలాంధ్ర-గుంతకల్లు: అనంతపురం జిల్లా గుంతకల్ సిపిఐ కార్యాలయంలో అగ్రిగోల్డ్ బాధితుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు అనంతపురం జిల్లా అధ్యక్షులు నారా యణప్ప హాజరైనారు. బుధవారం మాట్లాడుతూ ప్రభుత్వం ముందుకు వచ్చి రాష్ట్ర కమిటీలు జిల్లా స్థాయి కమిటీలు వేసి ఆస్తుల వెరిఫికేషన్ చేయటం అదే విధంగా స్పెషల్ కోర్టు కోసం ప్రయత్నం చేయడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. ప్రభుత్వం కమిటీలతో కాలయాపన చేయకుండా త్వరగా స్పెషల్ కోర్టు ఏర్పాటు చేసి అదే విధంగా సిఐడి తో ఒక సిట్ ఏర్పాటు చేసి అగ్రిగోల్డ్ ఆస్తుల వెరిఫికేషన్ ప్రక్రియని వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. వాటిని వేలం ద్వారా అమ్మి గాని లేదా బాధితులకు భూములు ఇవ్వడం ద్వారా త్వరగా సమస్యను పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతిరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఎక్కడ నిర్లక్ష్యం వహించిన మరొక ఉద్యమానికి అందరం సిద్ధం కావాలని బాధితులని కోరారు ప్రభుత్వం ఏదో పని చేస్తుంది కదా అని అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెన్సీ వెల్ఫేర్ అసోసియేషన్ గా లేదని రాష్ట్రవ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితులు అందరిని కలిసి జరుగుతున్న విషయాలు తెలియజేస్తూ ప్రభుత్వం త్వరగా పని చేయాలని చేయకపోతే మనమందరం మరొక ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ అగ్రిగోల్డ్ వెంకటేశులు, గౌరమ్మ, జయమ్మ, అగ్రిగోల్డ్ ఏజెంట్లు బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకారాలు అందించాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

విశాలాంధ్ర-అనంతపురం: షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి లక్ష్యం మేరకు లబ్ధి చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో సాంఘిక / గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల కాంపోనెంట్ మానిటరింగ్ కమిటీ జిల్లా స్థాయి సమీక్ష సమావేశాన్ని సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకంలో 17.08 శాతం ఎస్సీలకు, 5.53 శాతం ఎస్టీలకు వ్యయానికి సంబంధించిన శాతం ఖర్చు చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీలకు అందించాల్సిన పథకాల లబ్ధి పూర్తిగా అందించాలని, ఇందులో ఎప్పటికప్పుడు పురోగతి ఉండాలన్నారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూలు తెగల వారికి ప్రభుత్వం నుండి అందే సహాయ సహకారాలను పూర్తిస్థాయిలో అందేలా చూడాలని ఆదేశించారు. లబ్ధిదారులకు అందించాలన్నారు. ఈ సమావేశంలో డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, జడ్పి సిఈఓ శివశంకర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఉమామహేశ్వరమ్మ, డిసిఓ అరుణకుమారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, సిపిఓ అశోక్ కుమార్, హౌసింగ్ పిడి శైలజ, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, పీఆర్ ఎస్ఈ జహీర్ అస్లాం, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ శ్రీనివాస యాదవ్, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, మెప్మా పిడి విశ్వజ్యోతి, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హార్టికల్చర్ డిడి ఉమాదేవి, ఏపీఎంఐపి పీడీ రఘునాథరెడ్డి, డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఐసిడిఎస్ పీడీ నాగమణి, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సురేష్, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, డిపిఓ నాగరాజు నాయుడు, డివిఈవో వెంకటరమణ నాయక్, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, ఆయా శాఖల శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హెచ్ఐవి, ఎయిడ్స్‌ను నియంత్రిద్దాం..

ఎన్జీవోలతో సమీక్ష

విశాలాంధ్ర-అనంతపురం: ఉమ్మడి అనంతపురం మరియు ఉమ్మడి కర్నూలు జిల్లాలో హెచ్ఐవి/ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమాల్లో పనిచేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రాంతీయ సమీక్షా సమావేశాన్ని బుధవారం స్థానిక మాసినేని గ్రాండ్ హెూటల్లో జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ మండలి ప్రాజెక్టు డైరెక్టర్ డాక్టర్ కె.నీలకంఠారెడ్డి స్వచ్ఛంద సేవా సంస్థలు హెచ్ఐవి/ఎయిడ్స్ సుఖ వ్యాధులు నివారణలో హై రిస్క్ గ్రూపులు అయిన మహిళా సెక్స్ వర్కర్లకు, స్వలింగ సంపర్కులకు, ట్రాన్స్ జెండర్ లకు అందుతున్న సేవలు, నివారణా చర్యలపై సమీక్షించారు. ఈ సమావేశంలో ఏపీ ఎస్ ఏసి ఎస్ అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ డా.కామేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ... స్వచ్ఛంద సంస్థలు అందించిన సేవల ఆధారంగా ప్రతి స్వచ్ఛంద సంస్థ కు గ్రేడింగ్ ఇవ్వటం జరుగుతుందని, గ్రేడింగ్ ప్రకారం వారికి నిధులు మంజూరు చేయటం జరుగుతుందని తెలిపారు. ఏపీ ఎస్ ఏ సి ఎస్ డిప్యూటీ డైరెక్టర్ డా. శ్రీనివాస వర్మ, డబ్ల్యూ హెచ్ ఓ కన్సల్టెంట్ సుకుమార్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా స్వచ్ఛంద సంస్థల పనితీరు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. ఈ.బి. దేవి, అనంతపురం, కర్నూలు, నంద్యాల జిల్లాల లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారులు డా. అనుపమ జేమ్స్, డా. భాస్కర్, డా. శారదా బాయి, అనంతపురం, కర్నూలు జిల్లాల ఎయిడ్స్ నియంత్రణ క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్లు వెంకట రత్నం, అలీ హైదర్ సూపర్ వైజర్ రమణ, సిబ్బంది మురళి, నారాయణ స్వామి, వైద్య, ఆరోగ్య శాఖ డెమో త్యాగరాజు, డిప్యూటీ హెచ్.ఈ.ఓ గంగాధర్ అనంతపురం, శ్రీ సత్యసాయి, కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన స్వచ్ఛంద సంస్థల ప్రాజెక్టు డైరెక్టర్లు, ప్రాజెక్టు మేనేజర్లు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సొంత భవన నిర్మాణానికి యూటీఎఫ్ చేయూత..

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని పారిశుధ్య కార్మికుల సొంత భవన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ధర్మవరం జోన్ ఆధ్వర్యంలో పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుల నాయకులకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, సిఐటియు నాయకులు జెవి. రమణ, యుటిఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్ ధర్మవరం జోన్ యుటిఎఫ్ నాయకులతో కలిసి 10,000 (పది వేల రూపాయలు) పారిశుద్ధ కార్మికుల నాయకులు బాబు, ముకుంద, ఓబులేసు, పుల్లన్న ,చెన్నకేశవులు, వెంకటరాముడు, రమేష్, శ్రీనివాసులు,, తదితరులకు యూటీఎఫ్ నాయకు లకు అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ పారిశుధ్య కార్మికుల యొక్క న్యాయబద్ధమైన హక్కులకు పోరాటాలకు ఎప్పుడు యూటీఎఫ్ అండగా ఉంటుందని వారి సంక్షేమానికి తమ పరిధిలో కృషి చేస్తుందని తెలియజేశారు., ఈ కార్యక్రమంలో స్థానిక యూటీఎఫ్ నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బీఎస్పీ అనంతపురం జిల్లా ఇన్‌చార్జిగా బైనేని శ్రీనివాసరాజు

విశాలాంధ్ర-గుంతకల్లు: బీఎస్పీ జిల్లా ఇన్‌చార్జిగా గుంతకల్లు పట్టణానికి చెందిన తనను రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్‌కుమార్ నియమించినట్లు బైనేని శ్రీనివాసరాజును బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. నా మీద నమ్మకంతో జిల్లా ఇన్చార్జి బాధ్యతలు ఇచ్చిన బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు బందెల గౌతమ్ కుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ జిల్లాలో అందరినీ కలుపుకొని పార్టీ అభివృద్ధికి మరింత తోడ్పడుతానని తెలిపారు. నియామకానికి సహకరించిన రాష్ట్ర కార్యదర్శులు రాయల సీమ జోన్ ఇన్చార్జిలు గద్దల నాగ భూషణం, చిందనూరు నాగరాజు, జిల్లా అధ్యక్షులు కాసాని నాగరాజుకి జిల్లా కమిటీ వారికి, సీనియర్ నాయకులక కృతజ్ఞతలు తెలియజేశారు.

సాగులో విత్తన శుద్ధి తప్పనిసరి

విశాలాంధ్ర-గుంతకల్లు : మండల పరిధిలోని అమిన్‌పల్లి, ములకలపెంట గ్రామాలలో వ్యవసాయ అధికారిని డి.లీన వసుంధర బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. రాయల సీమ జిల్లాల్లో వేరుశనగ, కంది పంటలు ఎక్కువ చేస్తున్నారని విత్తనశుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని కీటకాలు ఆశించకుండా ఉండేందుకు తగిన సూచనలు తెలిపారు. రైతులు అడిగిన సమస్యలు ఏమి మందులు ఎరువులు వాడాలో కూడా పరిష్కారం తెలిపారు. కార్యక్రమంలో ఎంపీఈఓ లోకేష్, వీఆర్ఏ మస్తాన్ పాల్గొన్నారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-డ.హీరేహాళ్: మండలంలోని ఎంపిడిఓ దాసనాయక్ సీనియర్ అసిస్టెంట్ వెంకటేష్‌కి కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు చేశారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని దీవించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి యోగానంద టైపిస్ట్ రాఘవన్ జూనియర్ అసిస్టెంట్ నారాయణ స్వామి పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సాగులో యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడులు ..

విశాలాంధ్ర-కూడేరు : మండల పరిధిలోని మరుట్ల గ్రామం నందు మండలం వ్యవసాయ అధికారులు పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని చేపట్టారు. ఖరీఫ్‌లో ఆముదం తదితర పంటల సాగు విధానలు చీడపీడల నివారణ గురించి రైతులకు తగు సూచనలు తెలియజేసారు. సమగ్ర యాజమాన్య పద్ధతులు పాటించడం వలన అధికంగా దిగుబడి రైతుసాధించవచ్చు అని తెలిపారు. రైతు లింగమయ్య పొలంలో ఆముదం పంటను పరిశీలించారు. రైతులు సాగు చేసిన పంటలకు వేరుశనగ, టమోటా,కంది, బత్తాయిలకు వాతావరణ బీమా ప్రీమియం జులై 15 లోపు చెలించనచో ఏదైనా ప్రకృతి వైపరీత్యాల వలన పంట నష్టం జరిగితే బీమా వర్తిస్తుంది అని రైతన్నలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో శుభకర్, ఎఇవో రాఘవేంద్ర, విపిఏ నారాయణమ్మ, తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

నూతన యాజమాన్య పద్ధతులతో అధిక దిగుబడి సాధించండి

వ్యవసాయధికారి నాగరాజు

విశాలాంధ్ర - ఆగళి : రైతులు పంటసాగులో నూతన యాజమాన్య పద్ధతులు పాటించి అధిక దిగుబడి సాధించాలని వ్యవసాయధికారి నాగరాజు సూచించారు. మండల పరిధిలోని కోడిపల్లి,దాసేగౌడనపల్లి, గ్రామాల్లో మంగళవారం ఇరిగేపల్లి, నందరాజనపల్లి గ్రామాల్లో బుధవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగరాజు రైతులతో వ్యవసాయం అనుబంధ శాఖలకు సంబంధించి వివిధ రకాల పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా పత్తి, కనకాంబరం, మల్బరీ, వక్క, పంటలను రైతులతో కలిసి సందర్శించి ఆ పంటలలో పాటించవలసిన నూతన యాజమాన్య పద్ధతులు,సస్య రక్షణ పద్ధతులను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులతోపాటు అనుబంధ శాఖల అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు, రైతు సేవా కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ మండల కమిటీ ఎన్నిక..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఎంఆర్పీఎస్ మండల నూతన కమిటీని ఉద్దేహాళ్ గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి బుధవారం రాష్ట్ర నాయకులు సుబ్బారావు, జిల్లా అధ్యక్షులు హరిగోపాల్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ మండల అధ్యక్షులుగా శ్రీధరఘట్ట చంద్ర, ఉపాధ్యక్షుడిగా కొళగానహళ్లి ఉమేష్, ప్రధానకార్యదర్శిగా బండూరు శివరామ్, కార్యదర్శిగా ఉప్పరహాళ్ రాజును ఎన్నకైనట్లు తెలిపారు. సింగేపల్లి సురేష్ ఎమ్మార్పీఎస్ ఉద్యమ కార్యాచరణ పాటించకుండా స్వలాభంకోసం తిరుగు తున్నందున సురేష్‌ను ఎంఆర్పీఎస్ నుండి తొలగించామని చెప్పారు.. నూతన సభ్యులు మాదిగల సంక్షేమం కోసం పనిచేయాలని సుబ్బారావు, హరిగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమంత, కొల్లన్న, పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు ఘనంగా సన్మానం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం గుమ్మగట్ట నుండి బదులపై వచ్చిన ఎమ్మార్వో శ్రీనివాస్ కు ఓబులాపురం టిడిపి నాయకులు ఎమ్మార్వోకు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో లాయర్ పంపాపతి మహేష్ శివప్ప తదితరులు పాల్గొన్నారు.

జగన్ మోహన్‌రెడ్డిని కలిసిన కనేకల్ నాయకులు ..

విశాలాంధ్ర-కణేకల్లు: మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి వైసీపీ కార్యాలయంలో కలిసిన కనేకల్ నాయకులు కార్యకర్తలు.కనేకల్ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఫస్ట్ క్లాస్ కాంట్రాక్ట్ జయరామిరెడ్డి, సీనియర్ నాయకులు రాయదుర్గం వాణిజ్య విభాగ అధ్యక్షులు ఆర్కే బద్రి నారాయణ కుమారుడు బాల వంశి కలిశారు, ఆయనకు పూలబుకేజీ శాలువాతో సన్మానించారు. అలాగే సజ్జల రామకృష్ణారెడ్డిని ఏవి సుబ్బారెడ్డిని కలవడం జరిగింది. వీరితోపాటు కనేకల్ మండల పార్టీ కార్యదర్శి మారుతి యూత్ సెక్రెటరీ గంగవరం సర్మన్ కొడుకు యూత్ లీడర్ ఫక్రుద్దీన్ అనేక సమస్యలపై చర్చించారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి పార్టీని బలోపేతం చేయాలని రానున్న ఎన్నికల్లో తమ పార్టీ కచ్చితంగా గెలుపు కోసం అందరూ ఐకమత్యంగా పనిచేయాలని సూచించారు.

స్వచ్ఛభారత్ మిషన్ గ్రామీణ దశపై సమీక్ష సమావేశం

విశాలాంధ్ర-గుడిబండ: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ దశ 2020 - 21 నుండి 2025 - 26 వరకు మిషన్ మోడ్‌లో అమలు చేయడం జరిగిందని ఎంపీడీవో కేశవరెడ్డి పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో కోఆర్డినేటర్లు గ్రామపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలు జిల్లాలకు జాతీయ ర్యాంకింగ్ ను అందించడానికి తాగునీరు పారిశుద్ధ్య విభాగం స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025 చేపట్టాలని భావిస్తుంది.. గ్రామాల్లోని ప్రజాప్రదేశాల నమూనా సర్వే ద్వారా ఎస్.బి.ఎం-జి పురోగతిని నిర్ధారించడంలో సాయపడుతుందని వివిధ స్వచ్ఛత పారామితులపై వాటి స్థితిని అంచనా వేస్తుందని ఎస్ జి ఎల్ ఆర్ వెబ్సైట్లో పంచతంత్ర పాటు ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం జిల్లా మరియు బ్లాక్ సాయి ప్లాంట్ కార్యాచరణ స్థితిని అంచనా కూడా జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కేశవరెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో నాగరాజు నాయక్, పంచాయతీ కార్యదర్శులు మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం మండలంలోని ఓబులాపురం గ్రామ సమీపాన వెలసిన మహాలక్ష్మి అమ్మవారికి అమావాస్య సందర్భంగా విశేష పూజలు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. కర్ణాటక నుండి వందలాదిమంది భక్తులు వచ్చి అమ్మవారికి పూజలు చేసే ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ పూజా కార్యక్రమంలో రఘు స్వామి మరియు బృందం పాల్గొన్నారు.

ఆశా. వర్కర్ల కాళీ నోటిఫికేషన్ విడుదల...

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని ఖాళీగా ఉన్న ఆశా వర్కర్ల పోస్టులను నోటిఫికేషన్ కూడేరు మండల వైద్య అధికారి కుమారి ఉషారాణి నోటిఫికేషన్ విడుదల చేశారు. కూడేరు, గోటుకూరు రెండు సచివాలయ పరిధిలో ఉన్నవారు మాత్రమే అప్లై చేసుకోవాలని జూన్ 25వ తేదీ నుండి 30వ తేదీ లోపల అప్లికేషన్లు అందజేయాలని వైద్య అధికారి కుమారి ఉషా రాణి విలేకరులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు..

గ్రామ సర్వేయర్ల పెన్డౌన్ డౌన్ నిరసన

విశాలాంధ్ర-కణేకల్లు: రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సర్వే ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు పైన కనేకల్లు తహసిల్దార్ వారికి కణేకల్ మండలంలోని అందరూ గ్రామ సర్వేయర్లు వినతిపత్రం అందజేశారు. ఇందులో భాగంగా గ్రామస్థాయి ఉద్యోగులకు సొంత మండలంలో పోస్టింగ్ అవకాశం ఇవ్వాలని అంతర్ జిల్లా బదిలీలు ఇవ్వాలని కోరుతూ మా న్యాయపరమైన విన్నపాలు పరిష్కారం చూపే వరకు శాంతియుతంగా నిరసన తెలియజేశారు.

రహదారి ఏర్పాటు చేయండి

విశాలాంధ్ర-శింగనమల: మండల పరిధిలోని లోలూరు క్రాస్ నుండి మదిరేపల్లి వరకు రోడ్డు గుంతల మయంగా తయారైందని, వాహన చోదకులు అనునిత్యం గుంతల రోడ్లో పడుతూ లేస్తూ ఆసుపత్రిలో పాలవుతున్నారని, తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలు ఇచ్చి గెలిచిన అనంతరం రోడ్డు నిర్మాణ పనులు మరిచారని, ప్రజల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లోలూరు గ్రామం నుండి గార్లదిన్నె జడ్పీహెచ్ స్కూల్‌కి విద్యార్థులు గుంతలమయమైన రోడ్లపై

ప్రయాణం చేయలేక తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారని, నిరంతరం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి ప్రజలకు అనువైన రోడ్డును నిర్మించాలని కోరుతున్నారు. గతంలో గార్లదిన్నె మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రోడ్డు విషయమై కలెక్టరుకు విన్నవించినప్పుడు ఆయన సంబంధిత అధికారు లను పిలిచి తక్షణమే సమస్యను పరిష్కరించాలని తెలియజేసినా ఇంతవరకు అతీగతీ లేదని ఇప్పటికైనా రోడ్డు పనులు చేపట్టాలని ప్రజలు విద్యార్థులు కోరుతున్నారు.

ఆంగ్ల ఉపాధ్యాయుడిని కొనసాగించాలి

విశాలాంధ్ర-గుడిబండ: మండల పరిధిలోని పీసీ గిరి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయులుగా పని చేస్తున్న రవికుమార్ ఇటీవల జరిగిన బదిలీలలో పైడేటి నరసాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు.అయితే ఆయన అక్కడ చేరి మళ్లీ ఇక్కడికి రాలేదు. అయితే సిఎస్సి ఈ నిబంధన ప్రకారం అక్కడ విధులకు చేరి ఈ పాఠశాలకు ఆంగ్ల ఉపాధ్యాయుడు గా రిలీవర్ వచ్చేంతవరకు ఇక్కడే విధులు నిర్వహించాలి. ఈ పాఠశాలలో ఆంగ్లం బోధించడానికి ఎవరూ లేకపోవడంతో ఈ పాఠశాలలో విద్యాభివృద్ధి కుంటుపడే ప్రమాదం ఉందని విద్యా కమిటీ సభ్యులు విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని జిల్లా విద్య ఉన్నత అధికారులు జిల్లా విద్యుత్ శాఖ అధికారులు. వెంటనే స్పందించి పి.సి.గిరి గ్రామం జెడ్పీ ఉన్నత పాఠశాలకు ఆంగ్ల ఉపాధ్యాయుడు వచ్చేంతవరకు సదరు ఆంగ్ల ఉపాధ్యాయుడు రవికుమార్‌ను ఇదే పాఠశాలలో పనిచేయించాలని అంటున్నారు.

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు టీడీపీ సంఘీభావం...

విశాలాంధ్ర-గుంతకల్లు: మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ కార్మికులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి బుధవారం టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు బండారు ఆనంద్ మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగ కార్మికులు సుప్రీం కోర్టు గైడెన్స్ ప్రకారం జీతాలు ఇవ్వాలని కోరారు. 2014 -19 తెలుగుదేశం ప్రభుత్వంలో జీతాలు పెంచారని, ఆ తర్వాత వచ్చిన గత వైసీపీ ప్రభుత్వం అప్కస్ విధానం ప్రవేశపెట్టడంతో కార్మికులందరినీ ప్రభుత్వ ఉద్యోగుల జాబితాలో చేర్చడంతో సంక్షేమ పథకాలు అందడం లేదని అన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం విజయవాడ పర్యటనలో ఉండడంతో రాలేకపోయారని కార్మికులందరూ సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి చర్చించి పరిష్కరిస్తారని తెలిపారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఆప్లెట్ మస్తాన్ యాదవ్, ఎన్ అంజి, హనుమంతు, మహమ్మద్ గుజిరి కాజా, షేక్ ఫజులు, ఎమ్మెస్ మస్తాన్, పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంవిధాన హత్య దివస్ ..

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రాజనీతి శాస్త్ర శాఖ ఆధ్వర్యంలో రాజ్యాంగ హత్య దినోత్సవం నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆదినారాయణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1975లో విధించిన అత్యవసర పరిస్థితి, దాని చరిత్ర, ప్రాముఖ్యత, అందులోని లోపాలు గురించి విద్యార్థులకు వివరించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు ఎం సిరాజ్ అలీ ఖాన్ మాట్లాడుతూ.. 1975 జూన్ 25న ఇందిరాగాంధీ అంతరంగిక బాధ్యత అత్యవసర పరిస్థితి 352 ఆర్టికల్ ప్రకారం ప్రకటించారన్నారు. ఆ రోజు నుంచి రెండేళ్లపాటు 1977 జూన్ 21 వరకు అత్యవసర పరిస్థితి కొనసాగిందని ఆ కాలంలో అనేక ప్రముఖ రాజకీయ నాయకులు పత్రిక సంపాదకులు ఏ కారణం లేకుండా నిర్బంధించబడ్డారని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ టీ మస్తానప్ప, కళాశాల అధ్యాపకులు జి.అయ్యన్న, ఎన్.వెంకటేషులు పి రామాంజనేయులు, డి ప్రభాకర్ జె.నాగేంద్ర రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డీటీ పరిరక్షణకై 30న ఉరవకొండలో భారీ ర్యాలీ

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆర్డిటి స్వచ్ఛంద సంస్థను పరిరక్షించాలని కోరుతూ ఈనెల 30వ తేదీన ఉరవకొండలో రోడ్లు భవనాల అతిథి గృహంలో సమావేశాన్ని నిర్వహించి అనంతరం భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు ఆర్డిటి పరిరక్షణ సమితి నాయకులు సుబ్రహ్మణ్యం నాయక్, చంద్రశేఖర్, వెంకటేష్ నాయక్ తెలిపారు. బుధవారం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫాదర్ ఫెర్రర్ 1969లో ఆర్డిటిని స్థాపించిఉచిత విద్య, వైద్యం,గృహ నిర్మాణం, వాటర్ షెడ్డు నిర్మాణాలు, వికలాంగుల అభివృద్ధి కోసం స్పెషల్ స్కూల్ ఏర్పాటు చేసి, ప్రతి గ్రామానికి బడులు నిర్మించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడ్డారని.. అటువంటి ఆర్‌డిటి ఇప్పుడు కష్టాల్లో పడిందని దానిని కాపాడు కోవాల్సిన బాధ్యత మనపై ఉందని కేంద్ర ప్రభుత్వం విదేశీ ఫండ్స్ రానీయకుండా ఎఫ్‌సిఆర్ఏను నిలుపుదల చేయడం చాలా బాధాకరమన్నారు. ఆర్డిటి ద్వారా లబ్ధి పొందిన ప్రతి కుటుంబం 30 న జరిగే భారీ ర్యాలీకి తరలి రావాలని వారు పిలుపునిచ్చారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్..

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలంలోని పులకుర్తి గ్రామ శివారులో పేకాటాడుతున్న ఐదు మంది వ్యక్తులను పట్టుకుని వారి వద్ద నుండి 5300 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై గురు ప్రసాద్‌రెడ్డి తెలిపారు. సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ ధనుంజయ, కానిస్టేబుళ్ళు నాగరాజు, రంగా రెడ్డి, మల్లికార్జున, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.